# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

శనివారం 28 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 28, 2023

SANGAREDDY

పేజీలు : 12
PAGES


**కాంగ్రెస్ అంటేనే నాటకం.. నయవంచనకు కేరాఫ్ అడ్రస్**

- వాళ్ల మాటలింటే మోసపోతం.. గోస పడ్తం..
- చెవులతో విన్నది నమ్మకండి..
  **కండ్లతో చూసి ఓటేయండి**

మధ్యపేజీల్లో..

- కాంగ్రెస్‌వి ఝూటా మాటలు
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- వట్‌పల్లి పోతులబొగుడలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా అలయ్ బలయ్
- గులాబీమయమైన అల్లాదుర్గం, వట్‌పల్లి రోడ్డు
- క్రాంతికిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు
- కడుపుబ్బా నవ్వించిన జబర్దస్త్ ఫేమ్ నటులు



మంత్రి హరీశ్‌రావును ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

# కేసీఆర్ అంటేనే నమ్మకం

## విశ్వసనీయతకు మారు పేరు



**కాంగ్రెస్ అంటేనే నాటకం, నయవంచనకు కేరాఫ్ అడ్రస్** అని.. కేసీఆర్, బీఆర్ఎస్ అంటే విశ్వసనీయత, నమ్మకానికి మారుపేరని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే ఝూటా మాటలు వింటే మోసపోతం, గోసపడ్తమని.. చెవులతో విన్నది నమ్మకుండా.. కండ్లతో చూసి ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పోతులబొగుడ చౌరస్తాలోని పత్తి మిల్లు ప్రాంగణంలో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్‌బలయ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే క్రాంతికిరణ్, ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, జడ్పీ చైర్‌పర్సన్ మంజూశ్రీ జైపాల్ రెడ్డి, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ నియోజక వర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఇంటి బిడ్డాలా ఉంటాడని, ఆ మంచి తనమే నేటి ఈ అశేష జనవాహినికి నిదర్శనమన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. పాలపిట్టలాంటి మనసున్న సీఎం కేసీఆర్ స్వరాష్ట్రాన్ని సాధించి, తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే నంబర్‌వన్‌గా నిలబెట్టారన్నారు. కాంగ్రెస్ పాలనకు ప్రత్యక్ష సాక్ష్యం పక్క రాష్ట్రం కర్ణాటక పరిస్థితులే నిదర్శమని మంత్రి పేర్కొన్నారు. రైతుల కష్టాలు 60 ఏండ్ల పాలనలో ఏనాడూ గుర్తుకు రాలేదు. ఎన్నికలు రాగానే అబద్ధపు వాగ్దానాలతో రైతులను మోసగించాలనే ప్రయత్నం చేస్తున్నదన్నారు. రైతులను గుండెల్లో పెట్టుకుని చూసుకునే సీఎం కేసీఆర్‌కు రైతుల అండ ఎల్లప్పుడూ ఉంటుందని, ప్రతిపక్షాలు బూటకపు మ్యానిఫెస్టోలతో రైతులను బుట్టలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో తపనపడే వ్యక్తి అని, ఈ ఐదేండ్లలో గ్రామాలను చాలా అభివృద్ధి చేశాడని, మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. - అందోల్, అక్టోబర్ 27



సభకు హాజరైన జనం

# మహిపాల్‌రెడ్డికి పద్మశాలీల ఏకగ్రీవ మద్దతు

- కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- పద్మశాలీల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ
- గుర్తింపునిచ్చి, ప్రోత్సహించిన ప్రభుత్వానికి అండగా ఉండాలని పిలుపు
- పటాన్‌చెరులో పద్మశాలి సంఘం నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకులతో సమావేశం

8



ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న పటాన్‌చెరు నియోజకవర్గ పద్మశాలీ సంఘం ప్రతినిధులు

# గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట

- తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే
- బీఆర్ఎస్ హయాంలో తండాలకు బీటీ రోడ్లు, మెరుగైన రవాణా సౌకర్యం
- కాంగ్రెస్ పార్టీ గిరిజనుల ఓట్లు వేసుకొని..అభివృద్ధి చేయలేదు
- మరోసారి మోసం చేసేందుకు వస్తున్న కాంగ్రెస్..జాగ్రత్త
- జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు
- మొగుడంపల్లి మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం



8

మొగుడంపల్లి మండలంలోని సజ్జారావుపేట తండాలో ఓటు వేసి ఆశీర్వదించాలని గిరిజన మహిళలను కోరుతున్న జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు